


# వధువు మెచ్చిన వరుడు

అనంతభొట్ల వరలక్ష్మి శర్మ

పెళ్ళిపందిరినిండా జనం కిటకిటలాడి పోతున్నారు. అసలే ఎండాకాలం! ఎన్ని ఫాన్లు పెట్టినా, ఎన్ని కూల్‌డ్రింక్స్ సప్లై చేసినా అధితులను సంతృప్తిపరచలేక పోతున్నారు. రుమాళ్లతో విసురుకునేవారు, మరి కొంచం ఐసువేసి మంచినీళ్లు తెమ్మనే వాళ్లు, ఎటువైపు చూచినా ఎండబాధకు తట్టుకోలేక సతమతమై పోతున్నారు బంధువులంతా! యిక పిల్లల సంగతి చెప్పనే అక్కర్లేదు. వేసిన టెరిలిన్, నైలాన్ డ్రస్సులంతా విప్పి పారేయాలని విశ్వ ప్రయత్నంచేసి తల్లుల దగ్గర సన్నగా చివాట్లు తింటున్నారు. తల్లులకు మాత్రం ఏం సుఖం? కట్టుకున్న పట్టుచీరలు చెమటకు తడిసి ముద్దలైనా, తమ 'డిగ్నిటీకి ఎక్కడ లోపం' వస్తుందోనని మరికొన్ని నగలు దిగేసుకొని పెళ్ళికి హాజరైయ్యారు 2 గం. లకు ముహూర్తం. ప్రొద్దున్నే పెళ్లికూతురు గౌరిచేత గౌరీపూజ, వెంకటేశ్వర సమారాధన చేయించారు. పెళ్లికొడుకు పీటలపైన కూర్చొని బ్రాహ్మలు చెప్పే మంత్రాలు పఠిస్తూ గౌరీ సాక్షాత్కారం కోసం ఎదురుచూస్తున్నాడు....

ఇంతలో అక్కడికి రాంబాబు వచ్చాడు రాంబాబు గౌరికి మేనత్త కొడుకు. చిన్నప్పటినుంటి ఎంతగానో ప్రేమించాడు కానీ గౌరికి అతనియందు గౌరవము, అభిమానమేకానీ ప్రేమలాంటి భావం ఏనాడు కల్గనందున అతని ప్రేమను నిరాకరించింది. కానీ రాంబాబు ఆ కోపాన్ని మనసులో వుంచుకోక పెళ్లిలో అంతా తనై తిరుగుతున్నాడు . పెళ్లివారికి అన్ని మర్యాదలు స్వయంగా తానే చేస్తున్నాడు పెళ్లి కొడుక్కి కూడా అతనంటే చాల యిష్టం.

"ఏమండీ అన్నయ్యగారూ . చాల పరధ్యాన్నంగా ఉన్నారు...?" పెళ్లి కొడుకు ఉలిక్కిపడ్డాడు ...రాంబాబు మాటతో.

"గౌరి యింకా రాలేదని పాపం." ఈసారి చెవి దగ్గరికివచ్చి చిలిపిగా అన్నాడు పెండ్లికొడుకు సమాధానంగా చిరునవ్వుతో రాంబాబువైపు చూచాడు.

పెండ్లి పందిట్లో అందరూ కులాసాగా కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు "అబ్బాయికి ఎక్కడన్నారు ఉద్యోగం ?" కుతూహలంగా ప్రక్కనున్న అతన్ని ప్రశ్నించేదో పెద్ద మనిషి.

"బి ఇ చదివాడట కానీ మిలటరీలో యింజనీరుగా ఉంటున్నారట మరి చూస్తూ చూస్తూ ఎలా చేస్తున్నారో ఈ సంబంధాన్ని జానకిరామయ్యగారు"

"వధువు తానై మెచ్చిన వరుడయ్యా .. మరింక చెయ్యకేంజేస్తాడు?"

"అబ్బాయి ఎర్రగా బుర్రగా వున్నాడని చూసుకుందేకానీ మిలిట్రీవాడ్ని కట్టుకుంటే ఏం సుఖం? ఏ క్షణాన్ని యుద్ధం అన్నా వీళ్లు వెళ్లి రోడ్లు, అవీ పరీక్ష చెయ్యాలట ..... అలాగని ఎవరో చెప్పారులెండి మనకేం తెల్సు అయినా జానకిరామయ్యగారు వస్తున్నారు యిక ఆవిషయం ఎత్తకండర్రా" టక్కున అంతటితో ఆగి పోయిందా సంభాషణ .

జానకిరామయ్యగారిది బాగావున్న సంసారం. పైగా ఒక్కగా నొక్క కూతురు గౌరి. చక్కటి సంబంధాన్నితెచ్చి, అల్లుడ్ని యిల్లరికం ఉంచుకోవాలనుకున్నారు అసలు గౌరి యిష్టపడితే రాంబాబునే తమ అల్లునిగా చేసుకొనేవారు .... గౌరి, రాంబాబునేకాక, అసలు ఏ యితర సంబంధాలను ఒప్పుకోలేదు. ఆమెకు 'యిల్లరికం' అంటే ఎంత

మా(తం యిష్టంలేదు. వ్యక్తిత్వం వున్నవా డెవ్వడూ యిల్లరికానికి వప్పుకోడని, అలా వప్పుకోనివాడినే పెళ్లాడాలనే భావం ఆమెకి. జానకిరామయ్యగారు తెచ్చే సంబంధాలన్నీ . ఇల్లరికానికి యిష్టపడే అబ్బాయిలే! ఆ మాటన్నిటిని (తోసిరాజని 'హిందూ' పేపర్‌లో 'మె(టిమోనియల్' కాలంలోని 'వధువు కావాలి' అని (పకటించిన సుధాకర్‌ను సెలక్ట్ చేసి, ఆ అ(డసుకు హో కవరు రాసి పడేసింది

సుధాకర్ యింజినీరింగ్ పాసై (పస్తుతం మిలిటరీలో ఉద్యోగం చేస్తున్నాడు . అందగాడు అతనికి తల్లిదం(డితప్ప యితర బంధువులులేరు .. అతని తం(డి రెండవ (పపంచ యుద్ధంలో మిలిటరీ పనిచేసి, (పస్తుతం రిటైర్‌అయి ఇంటివద్దనే వుంటున్నారు. అందువల్లనే కొడుకు మిలిటరీలో చేరటానికి ఆయన అభ్యంతరం చెప్పలేదు.

సుధాకర్ అడ్వర్‌టైజుమెంటుచూచి ఎవరో యిద్దరు ముగ్గురు ఉత్తరాలు రాశారు . ఆవేం అతనికి అంత సంతృప్తిగా లేకపోయింది గౌరి (వాసిన ఉత్తరం గూడా అసంతృప్తితోనే చేతికితీసి కవరు విప్పాడు. ముచ్చటగా, ముద్దులొలికే అక్షరాలతో ఇంగ్లీషులో (వాయబడి వుందా ఉత్తరం. దాని సారాంశం యిది

'తను ఎమ్. ఏ ప్యాసైనట్లు, మిలిటరీ ఉద్యోగమైనా తనకేం అభ్యంతరంలేదని పెద్దవాళ్ళు తెచ్చే యిల్లరికపు సంబంధాలు యిష్టం లేక తానే స్వతం(తించినట్లు, తన్ను చూడను వీలానారోజువస్తే పెద్దలతో మాట్లాడవచ్చని . ..'

సుధాకర్‌కు ఈ ఉత్తరం ఎంతో నచ్చింది ఇంతటి స్వతం(తభావాలు కల్గిన అమ్మాయి కోసం అన నిరీక్షణ ఫలించిందనుకున్నాడు. తం(డికీ ఉత్తరం చూపి, ఆయన అభి(పాయం పైన, గౌరి ఉత్తరానికి జవాబిచ్చేడు సుధాకర్.

డియర్ గౌరీ,

నీ ఉత్తరం అందింది .నీ స్వతం(త భావాలు, విద్య అన్నీ నాకు నచ్చాయి. కానీ 'పెళ్లి చూపులు' అనే సాంఘిక ఆచారం నా కంతగా నచ్చదు. ఎంత చదువుకున్న వాళ్లమైనా అందరిముందు, మనల్ని బొమ్మల్లా కూర్చోపెట్టి, వెయ్యి (పశ్నలెయ్యటం నాకు నచ్చదు .నువ్వు కూడా నాతో ఏకీభవిస్తావని తలుస్తాను

ఆదివారంనాడు మ(దాసుకువచ్చి సాయం(తం 5½ గం. లకు పీపుల్స్‌పార్క్‌కు వస్తాను. అక్కడ మనం కల్సుకొని ఒకరి భావాలు ఒకరం తెల్సుకున్నాక పెద్దలతో మాట్లాడుదాం .

అంతమంది జనంలో మనం ఒకర్నొకరం ఎలా కల్సుకుంటామో ఏదో కథల్లోల్లాగా నువ్వనుకొని మరో అమ్మాయి దగ్గరికి వెళ్తావేమో . దయచేసి ఎ(రచీర కట్టుకొని వేరుగా కూర్చుంటే నిన్ను పోల్చగలను..... నేను సూటు వేసుకొని తెల్లరుమాలుకోటు జేబులోంచి కనపడేలా వుంచుకుంటా.....

మరిసెలవ్ ..సుధాకర్

ఆ ఉత్తరం పదే పదే చదువుకుంది గౌరి. . . ..

* * *

గౌరి ఒక్కతే పార్క్‌కు బయలుదేరి వచ్చి ఒక మూలగా బెంచీపైన కూర్చుంది చుట్టు చాల జతలు హుషారుగా తిరుగుతూ వున్నారు. పిల్లలంతా కేరింతాలు కొడ్తూ ఆడుతున్నారు ఒక్కసారి ఆమెకు తను చేస్తున్న పని మంచిదికాదేమోనని పిస్తుంది. పెద్దవాళ్లు తెచ్చే సంబంధంకాదని, తనంత తానే వెదకిన ఈ సంబంధం మంచిదని నమ్మక మేమిటి? ఒకవేళ అతను కానీ మంచివాడు కాడేమో? . తీరా చేసుకొని విడిచిపోతాడేమో అసలు అది నిజంగా పెళ్లి కని చేసిందా, లేక సరదాకు మగవాడిలా రాసిన ఆడపిల్లో.. .ఛాఛా. అలాంటి రకం అనిపించదు అతని మాటలు చాల నిజాయితీగా ఉన్నాయి. గౌరికి అతనంటే ఎంతో నమ్మకం కల్గుతోంది సుధాకర్ అలాంటి వాడుకాదు గట్టి నిశ్చయానికి వచ్చింది ...

'నేనిలాటి పని చేశానని అమ్మ, నాన్న ఏమంటారో! అతనేకులమో తెను విచారించనేలేదు అయినా దానికంత పట్టింపులు లేవు . అమ్మ నాన్న నా మాటను కాదనరు . .. ఐనా యింతసేపైంది. ఇంకా అతను రాడేమిటి చెప్మా' అనుకొంది నిమిషాలు గడిచేకొద్దీ ఆమెకు అతన్ని చూడాలనే ఆతృత జాస్తవుతోంది 'అతను సూటు వేసుకొని, తెల్లరుమాలు కోటు జేబులో కనపడేలా పెట్టుకుంటానన్నాడుకదూ. మరి ఎక్కడా కనిపించడేం?' చుట్టు మరోసారి కలయజూచింది గౌరి అతనుచెప్పిన టైముకు యింకా 15 నిమిషాలు జాస్తి అయింది. పార్క్‌లో దీపాలు వెలిగాయి. 'అయినా తన కేమిటి యింతతొందర? అరగంట ముందుగా వచ్చికూర్చుంది తను అతన్ని (పేమిస్తోందా? ఎందుకతని పేరు చెప్తే శరీరంలో ఏదో తియ్యని బాధ కల్గుతుంది? తన పిచ్చిగాని అతను వస్తాడో రాడో.. అసలు అతను ఎలా ఉంటాడో....తీరా అతను కథల్లోలాగా వికృతంగా ఉండటమో, లేక అంగవికలుడుగా వుండి, "క్షమించండి. .మీరింత అందంగా ఉన్నారు నేను వికలాంగుణ్ని" అంటూ నా మనసులో లేని పోని బాధను కల్గచెయ్యడు కదా? ఛాఛా అదంతా కథల్లో జరిగేవి. అయినా యితను యింకా రాలేదే . కూడా ఏ (ఫెండ్సునైనా వెంటేసుకొనివస్తాడేమో. వాళ్లముందు ఎల్లా మాట్లాడటం?

ఒకవేళ యిక్కడికివచ్చి నాకోసం వెదుకుతున్నాడేమో? వెదకటం దేనికి? అతను చెప్పినట్లు ఎ(రచీర కట్టుకొని వేరుగా కూర్చున్నాగా! అసలు నన్నుచూస్తే ఎవరైనా పోల్చేయగలరు ఎవరికోసమో నిరీక్షిస్తున్నానని' . అనుకొని విసుగ్గా వాచివైపు చూచింది 6 గం దాటబోతోంది....

"ఎక్స్యూజుమీ మేడం ." తియ్యటి కంఠం వినిపించి వెనక్కి తిరిగిచూచింది గౌరి ....

"మీపేరు గౌరికదూ.. "

"అవును మీరు . మీరు సుధాకర్ కదూ" గౌరి కంఠం వణికింది. తడబడుతూ ఒక్కొక్కమాటే అనసాగింది సుధాకర్‌ను చూడగానే అంతవరకు తనకు కల్గిన పిచ్చి ఆలోచనలకు నవ్వు వచ్చింది. "అంత చదువుకున్నారు . పెళ్లికొడుకునుచూస్తే అంత సిగ్గెందుకండీ మీ ఆడవాళ్లకు ...అయితే (స్త్రీ తన సహజ లక్షణాలను మరుగుపర్చ లేదు లేవండి . .మీకేం అభ్యంతరం లేకుంటే అలా కూర్చుందాము రండి"

నెమ్మదిగా ఇద్దరు నడుస్తు జనసమర్దం లేని (పశాంత వాతావరణంలోకి వెళ్లారు. వసంత రుతువుకావటంవల్ల పార్కులోని చెట్లన్నీ రంగు రంగు పూలతో మత్తైన వాసనలను (పసాదిస్తోన్నాయి. రంగు రంగు లైట్ల కాంతిపడి, సిగ్గుతో కందిపోయే గౌరి బుగ్గలు మరింత ఎ(రనైనాయి.

గౌరి ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తోందికానీ, ఏమనసు మనసులోలేదు. అతడు మంచివాడేనని, తన్ను మోసం చెయ్యడని సమర్థించుకోను (పయత్నిస్తున్నా, మనసు శంకిస్తోంది. యిద్దరూ చాల దూరం నడిచి బాగా వత్తుగా పెరిగిన గడ్డిమీద కూర్చున్నారు.

# వధువు మెచ్చిన వరుడు

"ఏమండీ యింతదూరం ఒక్కమాటన్నా మాట్లాడకుండా నడిచారు."

"ఓహో! యిదే కాబోలు అబ్బాయి గారి ప్రశ్నల జాబితాలోని మొదటి ప్రశ్న" అనుకొని నవ్వుకుంది గౌరి...

"అదేమీలేదండీ .... క్రొత్తవాళ్లతో మాట్లాడితే....అదీకాక ... ఏమిటో ..... భయంగా . .." చుట్టూ కలయజూచింది.

"గౌరీ" సుధాకర్ తన్మయత్వంతో గౌరి చేతులను తన చేతిలోకి తీసుకోబోయాడు.

గౌరి గుండెలు వేగంగా కొట్టుకున్నాయి ఆకాశమంతా చీకటి పులుముకొనివుంది. . వాళ్ళు కూర్చున్నచోట అట్టే దీపాలు కూడా లేవు.... 'ఒకవేళ ఇతను ఏమైనాచేస్తే' ఆ తలంపు రాగానే అతని చేతిలోని తన చేతిని లాక్కొని కొద్దిగా దూరంగా జరిగి కూర్చొని తన తొందరపాటుకు విచారించింది.

"గౌరీ....ఎందుకింత భయం నీకు నేను ఏ నీచభావంతోను యిలా రాలేదు. అంత చదువుకున్నదానివి .నువ్వు కూడా అందరిలా అనుమానపడితే నేనేమనుకోను? నిజమే! ఎంతైనా నువ్వు స్త్రీవి .నీ శీలాన్ని కాపాడుకోవలసిన బాధ్యత నీకువుంది నాలాంటి వాళ్ళు కొద్దిగా చొరవ తీసుకున్నా, మందలించాల్సిన అవసరం నీకు వుంది పరే పెళ్లయేవరకు నిన్ను తాకను తే! యిక ధైర్యంగా నాతో మాట్లాడు యిలా చూడు.. అసలు నావైపు సరిగా కన్నెత్తి అయినా చూచావా? నేను నచ్చానా గౌరీ. .. .నువ్వు నా కెంతో నచ్చావు . స్త్రీ సహజమైన లావణ్యం నీలో మూర్తీభవించి వుంది. నీకళ్లలోని కాంతితో ఎంత దూరమైనా, ఏ కష్టాలనైనా ఎదుర్కోగలను గౌరీ. నీ కిష్టమైతే మీవాళ్లతో వచ్చి మాట్లాడుతాను."

గౌరి కళ్లెత్తి అతనివైపు చూడలేక పోతోంది. కానీ ఏమీ మాట్లాడకపోతే బాగుండదని, "మీరు నాకు నచ్చారు" అంటూ కళ్లెత్తి సుధాకర్‌వైపు చూచింది. అతను తనవైపే కళ్లప్పగించి చూస్తున్నాడని తెలియగానే సిగ్గుతో కుంచించుకొనిపోయి, మెల్లగా ప్రక్కనున్న గడ్డిపరకలను చేతితో తుంచుతూ ఒక్కొక్కమాటే చెప్పసాగింది.


"మా నాన్నగారితో మీరుగానీ, లేక మీ నాన్నగారుకాని వచ్చి మాట్లాడితే బాగుంటుంది. యిప్పటికే నేను చాల స్వతంత్రించాను. అసలు నేను మా బావను చేసుకోనందుకే నాన్నగారు చాల బాధపడుతున్నారు నాన్నగార్కి అల్లుడ్ని యింట్లో వుంచుకోవాలని కోర్కె. ఆయన భావాలతో ఏకీభవించలేక నే నీ ప్రయత్నం చేశాను భగవంతుడు నన్ను చిన్నచూపు చూస్తాడనుకోను."

"సెభాష్ గౌరీ.....నీ భావాలతో ఏకీభవిస్తున్నాను. నాకు కట్నం అనుమాట ఇష్టం లేదు. మీ నాన్నగారు కాదు తీసికోవాలని పట్టుబడితే అది దేశరక్షణనిధికి విరాళంగా యిచ్చేద్దాం. నాకు పెద్ద ఆస్తి, పాస్తుల మీదయినాడూ ఆసక్తిలేదు... మా ఆస్తిని మా అమ్మను కూడా దేశం కోసం త్యాగం చేశారు మా నాన్నగారు. ఆయన అడుగుజాడలలోనే నడవాలనేది నా ఆశయం... నా ఆశయాలకుమాత్రం నీవెన్నడూ అడ్డుగా నిలవకూడదు గౌరీ నీ ప్రేమలోపడి, నా కర్తవ్య నిర్వహణలో లోపం వచ్చినా, నీవే దానికి పరిష్కారమార్గం చెప్పాల్సి వుంటుంది.

దేశంకోసం మన బాధ్యత ఎంతగానో వుంది. దానికి వివాహబంధం అడ్డుగా నిలవకూడదు నేను మిలటరీ ఉద్యోగస్తుణ్ణి..... అవసరంవస్తే వాళ్ళు ఎప్పుడు పిలిచినా వెళ్లాల్సి వస్తుంది. దానికి నువ్వేం బాధపడకూడదు. చూడు గౌరీ....! ప్రతి ఒక్కరూ స్వార్థం చూచుకుంటే దేశం ఏమైపోతుంది ? స్వరాజ్యం వచ్చాక యింకా యుద్ధాలు జరగకున్నా ఎప్పటికైనా రావని నమ్మకమేమిటి ? అందుకని వీలయినంతవరకు మనంచేసే ప్రతి పని మన చుట్టుప్రక్కల వారికీ, దేశానికి ఉపయోగపడేట్లు చేస్తే భగవంతుడు మనల్ని ప్రేమతో ఆదరిస్తాడు 'అయితే మీ కీ పెళ్లెందుకు?' అని నువ్వు అనుకోవచ్చు. ప్రతి మానవుడికి కోర్కెలు ఉండటం సహజం. తను కూడా పెళ్లి చేసుకొని భార్యతో స్వర్గసుఖాలు అనుభవించాలని వుంటుంది జీవితాంతం ఇంద్రియ నిగ్రహశక్తి వుంటుందనుకోను. పెళ్లి చేసుకకుంటే ఏ క్షణాన నేను ఏ బలహీనతకు లోనౌతానో? మా మేజర్ బలదేవ్‌సింగ్ చేసిన పని . ...తల్చుకుంటే ఎంతో బాధ అనిపిస్తుంది... ."అంటూ కళ్లనీళ్ళు గిర్రుమని తిరగగా మాట అంతటితో ఆపివేశాడు ..

"ఏమైంది ?" ఆత్రతగా అడిగింది గౌరి...

"మేజర్ బలదేవ్‌సింగ్‌కు 40 ఏండ్లు ఉంటాయి. ..అతన్ని విగ్రహంమాసి పొడలిపోనివాళ్లు ఉండరు .అతను స్త్రీని జీవితంలో నమ్మడు. జీవితాంతం పెళ్లి చేసుకోనని పెట్టుపట్టి తన జీవితాన్ని దేశం కోసమే వినియోగిస్తాననే దృఢ సంకల్పం గలవాడు అంతటి ఉన్నత ఆశయాలు గల్గినా కాని ఎలా వాలిగా అడవాళ్ళు కనిపిస్తే ఆసక్తితో ... కన్పుతూనే ఉన్నాడు,



కాశ్మీర్‌లో ట్రెయినింగ్ సెంటర్‌లో అందరికీ తర్ఫీదు యిస్తున్నాడు బలదేవ్‌సింగ్'' ఒక్కసారి అతని కళ్లముందు గతం గిర్రుని తిరిగింది.

* * *

సుధాకర్‌వాళ్లు కూడా అప్పుడు కాశ్మీర్‌లోనే ఉన్నారు. ఒకరోజు అందరూ సరదాగా బైట కూర్చొని కబుర్లు చెప్పుకుంటున్నారు ఉన్నట్టుండి బలదేవ్‌సింగ్ రైఫిల్ తీసుకొని లేచి, సుధాకర్‌ను తనతో రమ్మని సైగ చేశాడు ఏమిటో అర్థం కాకున్నా, అతని మాటను కాదనే శక్తిలేక అతన్ని అనుసరించాడు సుధాకర్ ...

''ఇంతదూరం నిన్ను పిల్చుకొని వచ్చినా కారణం అడగవేం?'' అన్నాడు మేజర్.. .

''అవసరమైతే మీరే చెప్తారుగా'' సంభాషణ ఇంగ్లీషులోనే జరిగింది.

''దూరంగాచూడు ప్రకృతి ఎంత బాగుందో! దాన్నిచూస్తే నీలో తియ్యని భావాలు కల్గటం లేదూ ? ఇప్పుడు ప్రక్కన ఓ ప్రేయసి వుంటే యింక స్వర్గం చేరువలోనే ఉన్నట్లు వుంటుంది''

''ప్రేయసా? మీకు కూడా ప్రేమ, ప్రేయసిలాంటి మాటలు తెల్సా?'' అంత వరకు అతని అలవాట్లు తెలియని సుధాకర్ ఆ మాటలకు ఆశ్చర్యపోయాడు ''ప్రేయసి అంటూ, జీవితాంతం ఒకే వ్యక్తిని ప్రేమిస్తూ కూర్చొని మనసు పాడు చేసుకునేలాంటిది కాదు. నాలో ఉద్వేగం కల్గినప్పుడు నాకు ఎదురు వచ్చిన ఏ స్త్రీ ఐనా నా చేతుల నుండి తప్పించుకోదు ...''

ఆమాటలు విన్న సుధాకర్‌కు మేజర్ పైన, ఎక్కడలేని ఆగ్రహం ముంచుకొచ్చింది ఆ క్షణాన్నే అతన్ని అక్కడే 'షూట్' చేసేయాలన్నంత ఆవేశం కల్గినా, యిద్దరి మధ్యా, ఆ కొద్ది కాలంగా కల్గిన స్నేహం వల్ల ఆ పని చెయ్యలేకపోయాడు

''కావాలంటే నువ్వు కూడా ఓ పిల్లను వెదుక్కో'' నవ్వుతూ సిగరెట్ వెలిగించాడు సింగ్.....

''ఇంకా నాలో అలాంటి భావాలు కలగటం లేదులెండి'' వ్యంగ్యంగా అన్నాడు సుధాకర్ ఒక్కమారు సుధాకర్‌వైపు తీక్షణంగా చూచి, చూపు మరల్చుకున్నాడు మేజర్ .

అలా యిద్దరూ చాల దూరం నడిచి వచ్చారు మేజర్ కళ్లకి ఎవరూ యింకా కనపడ్లేదు అతనిలో ఆవేశం జాస్తవుతోంది సుధాకర్‌కు విసుగు పుడ్తుంది .అతనసంగతి ఏమాత్రం తెలిసినా కూడా రాకపోను...కానీ వెనక్కి తిరిగిపోవటం సభ్యతకాదని, అతన్ని అనుసరిస్తూ ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తున్నవాడల్లా మేజర్ ఆగగానే తాను టక్కున ఆగిపోయాడు.

''బ్యూటిఫుల్..... మిస్టర్ సుధాకర్... నువ్విక్కడేవుండి మనవాళ్లెవ్వరూ యిటు రాకుండా చూడు.. వస్తే నన్ను కేకెయ్. . బై ది బై! నీకు ఒంటరిగా కూర్చుంటే తోచదేమో. ఈ బుక్ చదువు చాల బాగుంటుంది'' అంటూ వేగంగా వెళ్లిపోయాడు.

సుధాకర్‌కు నోట మాట రాలేదు. ఈరోజు యితని పశువాంఛకు బలిఅయ్యేదెవరో? అని దూరంగా చూపు నిలిపాడు. . క్రింద లోయలోంచి హుషారుగాగెంతుతూ, తుళ్లుతూ ఓ 20 ఏళ్ల పడుచు లోయ ఎక్కి పైకివస్తోంది . ఇంతదూరం నుండి ఆ పిల్లను పసికట్టిన మేజర్ దృష్టిని అభినందించాల్సిందే అనుకున్నాడు 'ఐతే ఈ పిల్ల శీలం కొంత సేపటిలో నాశనం కాబోతోందా? దీన్ని ఆపు చెయ్యటం నా విధి కాదా?' అని తన్ను తానే ప్రశ్నించుకున్నాడు సుధాకర్ .

అప్పటికే మేజర్ లోయలోకి దిగేస్తున్నాడు అక్కడ అసలు జన సంచారమేలేదు

''మేజర్‌సాబ్'' గట్టిగా కేకేసాడు 'ఏమిటన్నట్లు' వెనక్కి తిరిగేడు సింగ్ .''వెయిట్ ఎ మినిట్ ప్లీజ్'' అన్నాడు .

మేజర్ కళ్లల్లోని విసుగు కొట్టవచ్చినట్లు కనుపించింది. గబ గబ లోయలోకి వెళ్లి, ''మేజర్‌సాబ్. . ఆ పిల్ల జీవితం పాడు చెయ్యటం మీకు న్యాయమేనా?'' కొద్దిగా భయపడుతూనే అన్నాడు. ఆ మాటకు పక పక నవ్వేడు సింగ్. ''అనుభవం లేనివాడివి. . వీళ్లంతా యిటువంటి వాటికి అనుభవం ఉన్నవాళ్లోయ్. .నీకేం తెల్సు నన్ను వెళ్లనీయి''

''అదికాదు. ఆ పిల్ల ఏం అందంగా వుందని.....''నీళ్లు నమిలేడు .''

''నాకు కావాల్సింది ఆ పిల్ల యవ్వనం. అందంకాదు .యిక నువ్వు యిక్కడనుండి వెళ్లిపో. ..నువ్వసలు నాకు కాపలా కాయక్కరలేదు. ..'' విసురుగా వెళ్లిపోయాడు.

అయిదునిమిషాలు గడిచాయి. లోయలోంచి కెవ్వుమని కేక వినిపించింది. సుధాకర్ కాళ్లు చేతులు వణుకుతున్నాయి. వెళ్లి అతన్ని ఆ ప్రయత్నంనుండి విరమించను తనకు శక్తి లేదు...కాని...ఒక [illegible] ఈ అన్యాయానికి బలి అవుతూంటే చూడలేకపోతున్నాడు ... లోయలోంచి ఘర్షణ ప్రారంభమైంది. వదలమని ఆపిల్ల కేక లేస్తోంది. అరవనీకుండా మేజర్ గట్టి ప్రయత్నం చేస్తున్నట్లుగా ఉంది.. . ఆ పిల్ల గొంతు అంత కంతకు క్షీణించసాగింది. .యిక అక్కడ నిలవలేకపోయాడు సుధాకర్... కానీ ఆ సమయంలో తనేం చేసినా మేజర్ ఆగ్రహానికి గురి కావలసి వస్తుంది. మళ్లీ క్షణం ఆగాడు . ఈసారి మళ్లీ కేకలు గట్టిగా వినిపించాయి సుధాకర్ అటుకేసి పరిగెత్తాడు.. లోయలో ఆకుల గలగలలు వినిపిస్తున్నాయి. తన కళ్లబడిన దృశ్యం అతన్ని కలవరపెట్టింది. ఆ పిల్ల మేజర్ యినప హస్తాలలో నలిగిపోతోంది .''మేజర్‌సాబ్'' మళ్లీ కేకపెట్టాడు మేజర్ అది వినిపించుకునే స్థితిలోలేడు ఆ పిల్లమాత్రం ఆ గొంతు విని తల పైకెత్తి తన్ను రక్షించమని చేతులూపింది . సుధాకర్ మళ్లీ కేక పెట్టాడు ఈసారి మేజర్ తన పట్టు సడలించి పైకి చూశాడు అదే అదనుగా ఆ పిల్ల లేచి వేగంగా పరిగెట్టసాగింది. మరుక్షణం మేజర్‌కసిగా, ఆ వైపు రైఫిల్ పేల్చటం, ఆపిల్ల కుప్పగా కూలి గిలగిలకొట్టుకోటం జరిగిపోయాయి.

మేజర్ విసుగ్గా సుధాకర్‌వైపు చూచి లోయ ఎక్కి వచ్చేశాడు. సుధాకర్ కుప్పగా కూలిన ఆ పిల్ల దగ్గరికి వెళ్లాడు బాధతో మెలికలు తిరిగిపోతోంది కాళ్లు చేతులు కొట్టుకుంటోంది .. ఆ పిల్ల అనాథగా చనిపోతుంటే చూడలేక ఆ శరీరాన్ని తన చేతిలోకి తీసుకున్నాడు .. ఆ పిల్ల కృతజ్ఞతగా ఒక్కసారి చూచి సుధాకర్‌ను పెనవేసుకుపోయింది. సుధాకర్ ఆ పిల్లను రెండుచేతులతో పొదవి పట్టుకొని, ఆ అమాయకమైన కళ్లను తన పెదిమలతో స్పృశించగానే ఆ కళ్లు శాశ్వతంగా మూసుకుపోయాయి. ఆ శవాన్ని అక్కడేవుంచి భారంగా అడుగులేస్తు పైకివచ్చిన సుధాకర్, దూరంగా సింగ్ జరిగిందంతామరచిపోయి, ఇంకో పిల్లతో సరసాలాడటం గమనించి నిశ్శబ్దంగా అక్కడినుండి నిష్క్రమించాడు.

* * *

ఆనాటి సంఘటన కళ్లముందు జరిగింది జరిగినట్టు చెప్పేడు సుధాకర్. ''అప్పటి నుండి స్త్రీ అంటె నాకు చాల పవిత్రభావం ఏర్పడింది....ఆ పిల్ల కన్నుల్లో కన్పించిన

కృతజ్ఞత తెల్పుకుంటే....నాతో దుఃఖం చెల్లుబుకుంది గౌరి. నాకో చెల్లెలుంటే ఆమె ఈవిధంగా బలి గావింపబడివుంటే మేజర్‌ను ఏం చేసేవాడినో! కానీ....."

"బాధ పడకండి....ఇంతకూ ఆ పిల్ల చాల అదృష్టవంతురాలు. అతని పశువాంఛకు బలికాకుండా ప్రాణాలు విడిచింది" నిట్టూర్పు విడిచింది గౌరి.

"బాగా చీకటి పడింది గౌరి.... మీ నాన్నగారి ఫోను నెంబరిస్తే, మేము రేపు మీ యింటికి వస్తామని ఫోన్ చేస్తా! అన్నట్లు మా నాన్నగారు కూడా నాతో వచ్చివున్నారు.....రేపు యిద్దరం మీ ఇంటికి వస్తాం.....ఈలోగా మీ నాన్నగారితో ఈ విషయం చెప్పేయి" అంటూ గౌరి చేతులను తన చేతిలోకి తీసుకొని "తొందరలో మన యిద్దరినీ ఒకటి చెయ్యమని భగవంతుణ్ణి ప్రార్థిస్తాం గౌరి" అన్నాడు. అతని మాటను కాదనలేక ఆ చేతులతో తన చేతులను కలిపి 'ఈ చేతులను విడదీయకు ప్రభూ' అని మనస్ఫూర్తిగా ప్రార్థించింది.

*  *  *

మధుపర్కాలతో గౌరి వచ్చి పీటలమీద కూర్చుంది. తెరలోంచి కన్పిస్తున్న గౌరి అందమైన ముఖం చూస్తున్న సుధాకర్‌కు రాంబాబు మాటలు వినపట్టంలేదు.... "గ్రీటింగ్స్ వచ్చాయండీ అన్నయ్యగారూ..." అన్నాడు. విసుగ్గా వాటి నందుకొని పక్కన పెట్టేశాడు....గౌరి తెరచాటునుండి చిలిపిగా నవ్వుకుంది.....బ్రాహ్మలు మంత్రాలు చదివి తెర తీసేసారు....తృప్తిగా వధూవరులు ఒకరి నొకరు చూచుకున్నారు. కొంతసేపు గడిచింది .... ఈ మంత్రాలు ఎప్పుడయిపోతాయా, ఎప్పుడు తను గౌరి ఏకాంతంగా కూర్చుని కబుర్లు చెప్పుకొందామా అని ఆతృతపడుతున్నాడు సుధాకర్.....


ఇంతలో మామగారు అతని చేతికి ఎక్స్‌ప్రెస్ టెలిగ్రామ్ అందించారు. ఇచ్చింది మామగారు కనుక కవరు విప్పక తప్పలేదు. చైనా యుద్ధ సూచనలవల్ల అందరి లీవు కాన్సిల్ చేసినట్లు, అర్జంటుగా చెయ్యవలసిన పనులున్నందున వెంటనే బయలుదేరి బెంగుళూరు వచ్చేస్తే మరునటిరోజు ప్లేన్‌లో ఢిల్లీలో చేరాల్సి ఉంటుందని దాని సారాంశం. "ఇది చదవండి మామగారూ...." గుడ్లనీరు గిర్రుమని తిరుగుతుండగా టెలిగ్రామ్ మామగార్కి అందించాడు....

"నాకు తెల్సు యిలాంటిది ఏదో జరుగుతుందని. అసలు యిది నిజంగా వచ్చిన టెలిగ్రామా.....లేక....నువ్వు, నీస్నేహితులు కలసి పన్నిన పన్నాగమా? అమాయకురాలు గౌరి నీ వల్లో పడినందుకు తగిన శాస్తి చెయ్యగలవని నాకు తెల్సు....అయినా ఆ పిల్ల యిష్టానికి వ్యతిరేకించలేక ఈ పెళ్ళికి వప్పుకున్నాను. ఇంతవరకు గౌరి అదృష్టవంతురాలే! తీరా తాళికట్టి, ఆమె జీవితాన్ని నాశనం చేసి వెళ్ళకుండా ముందే తెలిసింది. మంచిదైంది. గౌరి లేమ్మా. యింట్లోకి వెళ్లు" అన్నాడు. "ఏమిటినాన్నా...." ఆశ్చర్యంగా అడిగింది.

"క్షమించండి మామగారూ...నన్ను మీరింత అపార్థం చేసుకుంటారని నేను కల్లో కూడా అనుకోలేదు....నిజమే! మేము ఎంతో ఉన్నత భావాలతో, ఒకర్నొకరం అర్థం చేసుకొని, పెళ్లి చేసుకోదలచింది తప్పే! మీ మాటవిని గౌరి యిల్లరికానికి యిష్టపడ్డవాడ్నే భర్తగా స్వీకరించాల్సింది.... కాని ఒక్కటిమాత్రం గుర్తుంచుకోండి జానకి రామయ్యగారూ! నాలో ఏమాత్రం మోసభావంవున్నా, మీకీ టెలిగ్రామ్ చూపేవాడ్నిగాను. తాళికట్టి, గౌరి శీలాన్ని పాడు చేసి, ఆపైన యిక్కడనుండి వెళ్లిపోయేవాడ్ని....." కోపంగా అడగదల్చుకున్నదేదో సూటిగా అడిగేశాడు.

"నాన్నా....ఏమిటినాన్నా మీమాటలు... మీరెంతో ఉన్నత హృదయులని, నేటి యువతీ యువకులను అర్థం చేసుకుంటారని అనుకొన్నానేకానీ, యింత నీచ అభిప్రాయం మాలో కల్గుతుందనుకోలేదు.... పెళ్లి పీటలమీద కూర్చున్ననాడే నేను వారి భార్యనయ్యాను. మీరు కాదన్నా, వీళ్లెవ్వరూ కాదనరు...." అంటూ కూర్చున్నబంధువుల వైపుచూపించింది. బంధువులంతా గుసగుసలు మాట్లాడుతున్నారు. అది చూచిన జానకిరామయ్యగార్కి కంపరం పుట్టింది. ఇంత జరిగాక తనకూతుర్ని ఎవ్వరూ పెళ్లాడను యిష్టపడరు ..... పైగా సుధాకర్ చెప్పిన మాటలు సమంజసంగానే తోచినై.

"మామయ్యా.... పెళ్లి మండపంలో నిల్చొని అల్లుడిని అంత హీనంగా మాట్లాడను నీ మనసెలా ఒప్పుతోంది. అయినా సుధాకర్ నువ్వనుకున్నంత నీచుడుకాడు. గౌరికి అన్ని విషయాలు తెల్పే ఈ పెళ్లికి సిద్ధపడ్డాడు. గౌరి నాకు ఆనాడు పార్కులో జరిగిన అన్ని సంగతులు చెప్పింది. అదీ కాక సుధాకర్ యుద్ధానికి వెళ్లటంలేదుగా.... అత్యవసరంగా ఏదైనా ట్రెయినింగ్ యిస్తారు కాబోలు..... వెళ్లి మళ్లీ వచ్చెయ్యడూ..... యిలా నలుగురిలో అవమానించటం న్యాయంకాదు." చిన్నవాడైనా రాంబాబు చెప్పినమాటలు అందరికీ నచ్చాయి.



"సరే కానియ్యండి" అన్న జానకిరామయ్య గారిమాటతో గౌరీ సుధాకర్‌లు దంపతులైయ్యారు. రాత్రి మెయిల్‌కు సుధాకర్ ప్రయాణమౌతున్నాడు. వెళ్లేలోగా గౌరిని చూచి, మాట్లాడి వెళ్లాలని వుంది. కానీ తామిద్దరికీ మధ్య ఏదో చెప్పలేని అఘాతం ఏర్పడింది. మధ్యాహ్నం పీటలమీద మామగారి ప్రవర్తనతో, "నిజమే యుద్ధమేవచ్చి, తను చచ్చిపోతే గౌరి జీవితం పాడవుతుంది." ఏ తండ్రి అయినా ఆలోచించేదేగా. ముందుగా ఈ ఆలోచన రానందుకు తన్ను తానే తిట్టుకున్నాడు. మెల్లగా గౌరి గదిలోకి వచ్చాడు సుధాకర్. గౌరి టేబిల్‌పైన తలవాల్చి ఏడుస్తోంది. తండ్రి ఆమెను సముదాయిస్తున్నాడు.....ఒక్క క్షణం అక్కడే ఆగాడు. యింతలో రాంబాబువచ్చి "గౌరిని చూద్దామనా అన్నయ్యగారూ..." అన్నాడు. రాంబాబునుచూస్తే సుధాకర్‌కు ఎంతో అభిమానం......గౌరి తనను కాదన్నా, ఆమె కోసం యితను ఎంతో ప్రాకులాడుతాడు. యింత ఉన్నతమైన హృదయం కలవాడ్ని గౌరి ఎందుకు కాదందా అని బాధపడ్డాడు. "రండి వెళ్దాం" అంటూ "మామయ్యగారూ కొంచం బైటకి వస్తారా" అన్నాడు జానకిరామయ్య నుద్దేశించి.

"రానాయనా...." అని బైటకి వెళ్లిపోయారు. "సుధాకర్...." కళ్లనీళ్లు తిరుగుతుండగా రాంబాబు, "అన్నీ సక్రమంగా జరిగితే ...ఈ రోజు" అపైన చెప్పలేక బైటకి వెళ్లిపోయాడు. "గౌరీ యింత మంచివాడిని ఎందుకు కాదని నాకోసం యింత బాధపడుతున్నావ్.....అతన్నిచూస్తే నాకెంతో బాధగావుంది" అన్నాడు సుధాకర్. "క్షమించండి....రాంబాబు నాకు మొదటనుండి సోదరుడిగా, గురువుగా, స్నేహితుడిగా మెలుగుతుండేవాడేకానీ, నా ఆలాంటి భావన ఏనాడూ కలిగించలేదు....."

"గౌరీ.....నేనే పరిస్థితిలోనైనా చనిపోతే, నువ్వుమాత్రం రాంబాబును కాదనకు. అతనితప్ప నిన్ను సుఖపెట్టేవాళ్లు ఎవరూ ఉండరు...." అతని మాటల కడ్డువస్తూ గౌరి అతని నోరు మూసేసింది.

"ఎందుకు నన్ను బాధపెడ్తారు? రాంబాబును నేను సోదరునిగాతప్ప యింక ఏ భావంతో చూడలేను. అతను జరిగింది మరచిపోయి సంతోషంగానే వున్నాడు. యింక మీరు ఆలాంటి మాటలు నా దగ్గర తేవద్దు. మీరు క్షేమంగా తిరిగి వస్తారు....." అంటూ భుజంపై వాలిపోయి వెక్కి వెక్కి ఏడ్చింది. సుధాకర్ ఆమె బుగ్గపై ఆఖరిసారిగా తన పెదవులనుంచి బైటకి వచ్చాడు.

* * *

ఆరు నెలలు గడచిపోయాయి. సుధాకర్‌నుంచి, వెళ్లగానే, వెంట వెంటనే వచ్చిన రెండు ఉత్తరాలుతప్ప మళ్లా ఉత్తరాలు లేవు. రెండో ఉత్తరం తాను ప్రస్తుతం హిమాలయాలలో ఉన్నట్లు, చలిలో ఉండలేక పోతున్నట్లు సూర్యరశ్మికి మంచు కరిగి పడటం ఎంతో అందంగా ఉన్నదని, కానీ అది చాల అపాయమని రాశాడు. తరువాత అతని క్షేమం తెలియలేదు. ఆలోచిస్తున్న గౌరికి, రాంబాబు, జానకిరామయ్యల మాటలు వినిపించాయి. "నాస్నేహితుడు తిరిగి వచ్చి ఈ కబురు చెప్పాడు...అతను వచ్చే సరికి సుధాకర్‌కు చాల సీరియస్‌గా ఉందట. గౌరినిగూర్చి కలవరిస్తున్నాడట. యింక బ్రతకడని డాక్టర్లు పెదవి విరిచేశారట. ఈలోగా అతనికి వళ్లు నయమై హాస్పిటల్ నుండి డిస్చార్జి అయి, సెలవు తీసుకొని వచ్చాడట." కొంచం ఆగి చుట్టూ కలయజూచి మళ్లీ మొదలెట్టాడు.

"మరి గౌరికి ఏమని చెప్తాం మామయ్యా! ఇది వింటే గౌరి ఏమవుతుందో భయంగా వుంది.....పోనీ మనం ఢిల్లీవెళ్లి హాస్పిటల్ వాళ్లను అడిగి తెల్సుకుంటే" అన్నాడు రాంబాబు. గౌరి ఈ మాటలు విని.....తన మాంగల్యాలను చేతిలోకి తీసుకొని దేముడికి నమస్కరిస్తూ ప్రక్కకు వాలిపోయింది.

ఆరోజే గౌరీ, రాంబాబు జానకి రామయ్యగారు ఢిల్లీ వెళ్లి ఎన్‌క్వయిరీ చెయ్యగా, సుధాకర్ చాల ప్రమాదకర స్థితికి వచ్చినట్లు, కానీ సడెన్‌గా అతను కోలుకుంటున్నాడని, అది భగవదనుగ్రహంతప్ప, మానవ ప్రయత్నంతో జరిగింది కాదని చెప్పారు.

గౌరిని చూడగానే సుధాకర్‌కు వెయ్యి ఏనుగుల బలం కల్గింది. గౌరి ఆత్రుతగా అతని శరీరంఅంతా పరీక్షగా చూచుకొంది. అతని చేతిని తన చేతిలోకి తీసుకొని భగవంతుని ధ్యానిస్తూ, కళ్లు మూసుకుని అతని వక్షంపై వాలిపోయింది.

ఆ దృశ్యం చూచిన రాంబాబు, జానకిరామయ్యగారు కండ్లు తుడుచుకొని, తృప్తిగా నిట్టూర్పు విడిచారు. ●








# తెలుసుకోదగ్గవి

ఈ పుస్తకంలో మీరు వెంటనే తెలుసుకోదగ్గ అనేక అద్భుత విషయాలున్నాయి. అన్ని మంచి యింగ్లీషు పత్రికలు, పుస్తకాలు ఒక సంవత్సరమంతా చదివి, వాటిలో ఆశ్చర్యాన్ని ఆనందాన్ని అనుభవాన్ని విజ్ఞానాన్ని యిచ్చేవి అనేక గొప్పవిషయాలు ఏరి కూర్చి ఇందులో యివ్వబడ్డాయి. పది సామాన్య జన్మలలో రాని అనుభవ ఆనందాలను దీన్లో కనీసం కాలక్షేపంగా చదివినంతలో పొందగలరు. అసలు ధర రూ. 10 అయినప్పటికి దేశసేవ ప్రచురణలు ఏలూరు, ఆంధ్రకు వెంటనే వ్రాసి తెప్పించుకొనేవారికి. వి. పి. పోస్టు ఖర్చులతో సహా రూ. 5 లకే పంపబడుచున్నది.